## క్లుప్తంగా

### వాకర్స్, యోగా మహిళా సంస్థకు నూతన కార్యవర్గం

అమలాపురం టౌన్: సాయి సంజీవిని వాకర్స్ యోగా ఆరోగ్య సేవా సంస్థ తన అనుబంధ సంస్థ మహిళా వాకర్స్, యోగా సంస్థను నెలకొల్పి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసింది. ఆ ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు అధ్యక్షతన స్థానిక చల్లావారి వీధిలో సోమవారం జరిగిన సమావేశం సాయి సంజీవిని వాకర్స్ యోగా మహిళా విభాగం అనుబంధ సంస్థను ఎన్నుకుంది. మహిళా సంస్థ అధ్యక్షురాలిగా జల్లి సుజాత, ఉపాధ్యక్షురాళ్లుగా డాక్టర్ రుద్రరాజు సాయి శిల్ప, డాక్టర్ ఎ.అనూష, కార్యదర్శిగా వానపల్లి విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా బొంతు కుమారి, ఉండుర్తి సుశీల, కోశాధికారిగా నలత్లా సరస్వతిదేవి, జాలీ వాకర్‌గా కడలి రామలక్ష్మి ఎన్నికయ్యారు. వీరి చేత త్వరలో వాకర్స్ గవర్నర్ ఎం.భాస్కరరావు ప్రమాణ స్వీకారం చేయిస్తారని సంస్థ అధ్యక్షుడు నాని రాజు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నల్లా నరసింహమూర్తి, కోశాధికారి బీవీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు చాట్ల లక్ష్మీనారాయణ, కొప్పిశెట్టి నాగేశ్వరరావు రవణం వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

### కాలభైరవునికి పూజలు

కాట్రేనికోన: బ్రహ్మ సమేత్యం పంచాయతీ మగసానితిప్ప గ్రామంలో ఉన్న కాలభైరవ స్వామికి శ్రావణ మాసం మొదటి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పంచాయతీ పరిధిలోని బలుసుతిప్ప, కొత్తపాలెం, మగసాని తిప్ప గ్రామస్తులు శ్రావణ మాసంలో వారానికి ఒక గ్రామం చొప్పున మూడు సోమవారాలు ప్రత్యేక పూజలు చేస్తారు. మొదటి సోమవారం మగసానితిప్ప గ్రామస్తులు ఆధ్వర్యంలో కోల సంబరాలు, పాలపొంగు (స్వామి వారి ఆలయంనకు ఎదురుగా పాలను పొంగించి క్షీరాన్నాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లాడి ఏడుకొండలు, మల్లాడి ఆదినారాయణ, భైరవమూర్తి, ఓలేటి సతీష్, తిరుమాని సత్తిబాబు తదితరులు ఉన్నారు.

### కార్డియాక్ క్లినిక్ ప్రారంభం



కార్డియాక్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న వైద్య దంపతులు డాక్టర్ రమేష్, వరలక్ష్మి

అమలాపురం టౌన్: కార్డియాలజీ వైద్య విభాగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న డాక్టర్ గేదెల అభిషేక్ వర్మ అమలాపురంలో అత్యాధునిక అభిషేక్ కార్డియాక్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ క్లినిక్‌ను ఆయన తల్లిదండ్రులు డాక్టర్ గేదెల రమేష్, డాక్టర్ వరలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు. గుండె సంబంధించి అన్ని అత్యాధునిక వైద్య వసతులు ఏర్పాటు చేసినట్టు అభిషేకవర్మ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ తోట సందీప్, డాక్టర్ గేదెల లక్ష్మీ దీప్తితో పాటు కోనసీమకు చెందిన పలువురు వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

### రోడ్లు అభివృద్ధి చేయాలి



ఏఎంసీ చైర్‌పర్సన్ దోలామణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నడిపూడి గ్రామ పెద్దలు

అమలాపురం రూరల్: గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలని ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణిని నడిపూడి గ్రామ పెద్దలు కోరారు. మాజీ ఎంపీటీసీ బైరిశెట్టి సాయిబాబు, రమణాతి నాగేశ్వరరావు, దొమ్మేటి సూర్యనారాయణ, కుడుపూడి ధన శ్రీనివాస్, కుడుపూడి సతీష్, రమణాది సతీష్, కేత త్రిమూర్తులు తదితరులు బండారులంకలో ఏఎంసీ చైర్ పర్సన్‌ను సోమవారం కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఏఎంసీ ద్వారా గ్రామాల అభివృద్ధికి రైతుల సంక్షేమ కోసం కృషి చేస్తామని డోలామణి తెలిపారు.

### ఆకట్టుకుంటున్న వస్త్ర ప్రదర్శన



ఎగ్జిబిషన్‌లో వస్త్రాలు, నగల ప్రదర్శనను తిలకిస్తున్న మహిళలు

అమలాపురం టౌన్: పట్టణంలోని గంగరాజు ఫంక్షన్ హాలులో వసుధ ఫ్యాషన్, లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో తయారైన వస్త్రాలతో ఏర్పాటైన ఎగ్జిబిషన్ మహిళలను ఎంతగానక్ష ఆకట్టుకుంటోంది. విద్యార్థినులు, మహిళల చేసే విక్రయాలకు అనుగుణంగా దేశంలోని ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, జైపూర్, కోల్‌కత్తా, మధ్యప్రదేశ్, చెన్నై, హైదరాబాద్ నగరాల నుంచి ప్రముఖ డిజైనర్లను తీసుకుని వచ్చి పట్టణ ప్రజలకు లేటెస్ట్ డిజైనర్ వస్త్రాలను పరిచయం చేస్తున్నట్లు ఎగ్జిబిషన్ నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్, సీతా కాంత్ పేర్కొన్నారు. దేశంలో పలు ప్రాంతాలకు చెందిన 50 మందికి పైగా డిజైనర్లు రూపొందించిన వస్త్రాలను ఈ ప్రదర్శన ఉంచినట్టు వారు తెలిపారు.

# చేనేతకు చేయూత

- చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం
- పథకాల అమలుతో ప్రోత్సాహం
- చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పింఛను
- నేతన్న నేస్తం ద్వారా మరింత లబ్ధి



ఇంజరంలో మగ్గంపై చీరలను నేస్తున్న చేనేత కుటుంబం

తాళ్లరేవు: ప్రభుత్వం చేనేత రంగానికి చేయూతనందిస్తోంది. గతంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్న చేనేత పరిశ్రమను అన్నివిధాలా ఆదుకుంటోంది. రడీమేడ్ దుస్తులు వచ్చిన తరువాత దాదాపు కనుమరుగవుతున్న చేనేత కార్మికులను ప్రోత్సహిస్తూ పథకాలను అందిస్తూ వారికి పునర్జీవనం పోసింది. మండల పరిధిలోని ఇంజరం, జార్జిపేట, నీలపల్లి తదితర పంచాయతీల్లో వందలాది మంది చేనేత కార్మికులు ఉండేవారు. అయితే రడీమేడ్ దుస్తులు రాక, గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో తీవ్ర నష్టాల పాలై చాలా మంది కార్మికులు చేనేత వృత్తికి దూరమయ్యారు. కొంత మంది ఆ వృత్తిని వదులుకోలేక ఉన్నారు. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేనేతకు పెద్దపీట వేసి సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది.

**అన్ని రకాలుగా..**

ముఖ్యంగా చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పింఛన్ సౌకర్యం కల్పించింది. దీంతో వందలాది కుటుంబాలకు మేలు జరుగుతోంది. వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా ఒక్కక్కరికి రూ.24 వేల చొప్పున వారి ఖాతాలలో ఏటా జమ చేస్తోంది. గడచిన నాలుగేళ్లలో ఒక్కో చేనేత కార్మికునికి సుమారు రూ.లక్ష మేర లబ్ధి చేకూరింది. ఒక్క ఇంజరం పంచాయతీ పరిధిలోనే సుమారు వంద మంది చేనేతలకు ఒక్కక్కరికి రూ.24 వేల చొప్పున ఏడాదికి రూ.24 లక్షలు, నాలుగేళ్లలో సుమారు కోటి రూపాయల వరకు అందించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా చేనేత సహకార సంఘాల సభ్యులకు ఆప్కో ద్వారా ఉన్న బకాయిలను సైతం ప్రభుత్వం దఫదఫాలుగా విడుదల చేస్తోంది. చేనేత కార్మికులు తయారు చేసిన చీరలు, ధోవతీలు, దుప్పట్లు, టవళ్లు, లుంగీలు, పంచెలు, ఖర్చీఫ్‌లు తదితర డ్రెస్ మెటీరియల్స్‌కు రిబేటు ఇచ్చి కొనుగోలు శక్తిని పెంచేలా చర్యలు చేపట్టింది. చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుండడంపై చేనేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### కార్మికుల జీవితాల్లో వెలుగులు



నష్టాలు చవిచూసి పరిశ్రమకు దూరమవుతున్న చేనేత కార్మికుల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపింది. వైఎస్సార్ నేతన్న నేస్తం, వస్త్రాలకు రిబేటు వంటి సౌకర్యాలు కల్పించడంతో తిరిగి కార్మికులు పరిశ్రమ వైపు చూస్తున్నారు. పథకాలు అందించి ప్రభుత్వం వారి కష్టాలను తీర్చింది. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

– ముద్దన వెంకట శివరామ ప్రసాద్, సర్పంచ్, ఇంజరం గ్రామ పంచాయతీ

### పూర్వ వైభవం



చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని విధించడంతో లాభాల్లో కోత పడుతోంది. గతంలో నూలుపై సబ్సిడీ, పావలా వడ్డీకే రుణాలు తదితర పథకాలు ఉండేవి. వాటిని గత ప్రభుత్వాలు రద్దు చేశారు. వాటిని పునరుద్ధరించడంతోపాటు జీఎస్టీని తొలగిస్తే చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం వస్తుంది.

– జట్ల ప్రసాద్, చేనేత కార్మికుడు



చల్లపల్లిలో లబ్ధిదారునికి పథకాలను వివరిస్తున్న పినిపే శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి రాంబాబు

## సంక్షేమ పాలనే జగన్ ధ్యేయం

- మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్
- చల్లపల్లిలో 'గడప గడపకూ'

ఉప్పలగుప్తం: ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించి సంక్షేమ పాలనే ధ్యేయం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నరని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ అన్నారు. చల్లపల్లి గ్రామ పంచాయతీ సచివాలయం–3 పరిధిలో ఊరపేట, మట్ల చెరువు ప్రాంతాల్లో ఎంపీడీవో కె.ఎస్.గౌరీ కుమారి ఆధ్వర్యంలో అధికారులతో కలసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం పనిచేస్తున్న తీరును తెలుసుకుని, అందుతున్న ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు వివరించారు. సంక్షేమ పాలనను అందిస్తున్న సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని శ్రీకాంత్ కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇసుకపట్ల జయమణి, కడిమి చిన్నవరాజు, పెయ్యల రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి, కార్యదర్శి పినిపే జయరాజు, సొసైటీ అధ్యక్షుడు దంగేటి దొరబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ బడుగు మేరీకుమారి, డైరెక్టర్ చప్పిడి దుర్గారావు, పార్టీ నాయకులు భోగిశెట్టి నరసింగ్, సుంకర చిన్నా, బడుగు శ్రీను, ఓగూరి విజయ్‌కుమార్, కోటుంలోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు లయన్స్ క్లబ్‌లో చెస్ పోటీలు

అమలాపురం రూరల్: కోనసీమ జిల్లా చెస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అమలాపురం లయన్స్ క్లబ్‌లో అండర్–15 చెస్ పోటీలు మంగళవారం నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపించిన నలుగురు బాలికలు, నలుగురు బాలురులను ఎంపిక చేసి అనంతపురంలో జరిగే రాష్ట్ర పోటీలకు పంపించనున్నట్టు జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ తాడి వెంకట సురేష్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 2008 జనవరి ఒకటో తేదీ తర్వాత జన్మించిన వారు అర్హులని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు 9849175179 నంబర్‌కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## లైబ్రరీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి

**జిల్లా కలెక్టర్ శుక్లాకు వినతి పత్రం అందించిన ఎమ్మెల్సీ కుడుపూడి**



కలెక్టర్ శుక్లాకు వినతిపత్రం అందించిన ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు

అమలాపురం టౌన్: అమలాపురం కుడుపూడి ప్రభాకరరావు పిల్లల పార్కు వద్ద ఉన్న మున్సిపల్ లైబ్రరీని డిజిటల్ లైబ్రరీగా అభివృద్ధి చేసేందుకు రూ.2 లక్షలు కేటాయించాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు కలెక్టర్ హిమాన్షు శుక్లాకు విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక– స్పందన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి ఈ మేరకు జిల్లా కలెక్టర్ శుక్లాకు వినతి పత్రం అందించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి నిధులు కేటాయింపునకు చర్యలు చేపడతానని చెప్పినట్టు ఎమ్మెల్సీ కార్యాలయం తెలిపింది.

## మహిళలను వేధిస్తే చట్టపరంగా శిక్షిస్తాం



ముక్తేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న దిశ డీఎస్పీ మురళీమోహన్

అయినవిల్లి: మహిళలను, బాలికలను, యువతలను వేధిస్తే చట్టపరంగా శిక్షిస్తామని దిశ డీఎస్పీ మురళీమోహన్ అన్నారు. సోమవారం ముక్తేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్ ఉత్తర్వులు, అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా ఆదేశాల మేరకు విద్యార్థులకు మహిళ రక్షణ, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, చట్టాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్ అబ్యూస్ సైబర్ క్రైమ్స్ మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ మురళీమోహన్ తన సిబ్బందితో కలసి అయినవిల్లి పోలీస్‌స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్కూల్ హెచ్‌ఎం, టీచర్స్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో వసతులపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ కృష్ణమోహన్

అల్లవరం: జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పనపై ఎంపీడీఓ కృష్ణమోహన్ సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశమై జగనన్న కాలనీలో లబ్ధిదారులకు అందించే తాగునీరు, విద్యుత్, రోడ్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేశారా లేదా అనే విషయాలను నమోదు చేయలన్నారు. వీటిపై ఆయా శాఖల అధికారులు జగనన్న కాలనీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు వారి లాగిన్ ద్వారా నమోదు చేస్తే ఎంపీడీఓ లాగిన్‌లో ఫైనల్ వెరిఫికేషన్ జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాంబ శివప్రసాద్, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### ఆక్వా సాగుతో ఇబ్బందులు

ఆత్రేయపురం: స్థానిక పెదహరిజన వాడలో ఆక్వా సాగుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ పేటలో పలువురు ఎంపీడీఓ నాతిబుజ్జికి వినతి పత్రం అందజేశారు. ఆక్వా చెరువులు సమస్య తీర్చిన తరువాత ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇప్పించాలని పలు డిమాండ్లుతో వినతిపత్రం అందజేశారు. దీనిపై సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ కాలాబత్తుల సీత, చిన్నారి, కాకి లక్ష్మి, లంబా నాగమణి, కాంతలక్ష్మి, యాలంగా ధర్మారావు, నేరేడుమిల్లి సత్యవతి, పాల్గొన్నారు.

### త్వరితగతిన టెండర్లు పూర్తి చేయాలి

ఆలమూరు: మండలంలోని గుమ్మిలేరులో తీవ్ర జాప్యం జరుగుతున్న సీసీ రోడ్డు పనుల టెండర్లను త్వరితగతిన పూర్తి చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆగ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హిమాన్షుశుక్లాకు స్పందనలో దరఖాస్తు అందజేశారు. గడప గడపకు మన ప్రభుత్వం పథకానికి సంబంధించి రూ.20 లక్షల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### కోడి పందాలపై దాడి

ఐ.పోలవరం: గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడి పందాలపై పోలీసులు దాడి చేశారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం.. సోమవారం ఎదుర్లంక గ్రామంలో కొబ్బరి తోటలో కోడి పందాలు ఆడుతున్నారని సమాచారం అందడంతో ఎస్సై బి.రాజేష్ సిబ్బందితో కలసి దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, రెండు కోడి పుంజులు, రూ.1,230లు నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

### అర్చకుడి మృతికి సంతాపం

ఐ.పోలవరం: శ్రీకాళహస్తి దేవస్థాన అర్చకులు ఆర్.శ్రీపాద శర్మ ఆకాల మృతికి రాష్ట్ర బ్రాహ్మణ పురోహిత సమాఖ్య అధికార ప్రతినిధి నాగాభట్ల రవి శర్మ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి ఆలయంలో సుమారు 40ఏళ్ల పాటు విశేష సేవలు అందించారు. వీరి మృతి తీరని లోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో యామిజాల నరసింహమూర్తి, పాదిలి నారాయణమూర్తి, నాగాభట్ల సుబ్రహ్మణ్యశర్మ ఉన్నారు.

### 26న యానాంలో స్కూళ్లకు సెలవు

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎల్‌డీసీ, స్టోర్‌కీపర్ ఉద్యోగాలకు ఈనెల 27న రాత పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో యానాం నియోజకవర్గ పరిధిలోని పరీక్షా కేంద్రాలుగా ఉన్న స్కూళ్లకు ఈనెల 26న సెలవు ప్రకటించినట్టు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హయ్యర్ సెకండరీ వింగ్ జేడీ డాక్టర్ బీజీ శివగామి ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత పరీక్ష జరుగనున్నందున ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అందుకే సెలవు ప్రకటించినట్టు తెలిపారు.

### ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలి

ముమ్మిడివరం: సమగ్ర శిక్ష అభియాన్ శాఖలో పని చేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ ముమ్మిడివరం ఎస్ఎస్ఏ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. 2014 జూన్ నాటికి సమగ్ర శిక్షా సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, జూలై నెల జీతం తక్షణమే విడుదల చేయాలని, ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని, ఎంటీఎస్ అమలు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు.

### దళిత యువకుడిపై ఎస్సై ప్రవర్తన అమానుషం

అమలాపురం రూరల్: అక్రమ కేసులతో దళిత యువకుడిపై కడియం ఎస్సై శివాజీ అమానుషంగా దాడి చేయడాన్ని టీడీపీ పార్లమెంటు ఇన్‌చార్జి హరీష్ బాలయోగి ఖండించారు. అపస్మారక స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యతని హెచ్చరించారు. ఈ మేరకు స్థానిక కార్యాలయం నుంచి సోమవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపోని కేసులతో నిత్యం వేధిస్తున్నారని విమర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని బాధ్యులైన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### అందరూ అప్రమత్తంగా ఉండాలి

మామిడికుదురు: ఇటీవల కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరం ఎస్సై పి.సురేష్ సూచించారు. విలువైన వస్తువులైన బంగారం, వెండి ఇతర వస్తువులను భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఎవరైనా ఇళ్ల నుంచి బయటకు వెళ్లే సందర్భంలో విలువైన వస్తువులను జాగ్రత్త పర్చుకోవాలన్నారు. ఊరు వదిలి వెళ్లే సమయంలో ఆ విషయాన్ని నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేని పక్షంలో సచివాలయ మహిళా పోలీస్ ద్వారా తెలియపర్చాలన్నారు. దీని వల్ల ఎల్‌హెచ్‌ఎంఎస్ పరికరాన్ని అమర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా చోరీలను అరికట్టడం, ఎవరైతే దొంగతనం చేశారో వారిని పట్టుకోవడానికి అవకాశం దొరుకుతుందని ఎస్సై సురేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని నేర నియంత్రణలో పోలీసులకు సహకరించాలని కోరారు.

### నేటి నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు

మామిడికుదురు: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేశామని ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. 22న మంగళవారం కరవాక, మగటపల్లి, ఆదుర్రుల్లోను, 23న గోగన్నమఠం, కొమరాడ, పెదపట్నం గ్రామాల్లోను శిబిరాలు జరుగుతాయన్నారు. 24న లూటుకుర్రు, పాశర్లపూడిలంక, మొగలికుదురు గ్రామాల్లోను, 25న పెదపట్నంలంక, ఈదరాడ, మామిడికుదురు–1 గ్రామాల్లోను శిబిరాలు జరుగుతాయన్నారు. ఆయా గ్రామాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రత్యేక ఆధార్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు సూచించారు.

# పక్కా సీసీ రోడ్లకు శ్రీకారం

- రూ.2.25 కోట్లతో పనులు
- పలు గ్రామాలకు తీరనున్న కష్టాలు
- ఏళ్ల తర్వాత అభివృద్ధికి శ్రీకారం



బి.దొడ్డవరం నుంచి అప్పనపల్లి వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు

మామిడికుదురు: ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ (ఏఐఐబీ) నిధులతో పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ పక్కా సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బి.దొడ్డవరం–అప్పనపల్లి, పాశర్లపూడిలంక–ఆదుర్రు గ్రామాల నడుమ పంచాయతీరాజ్ శాఖకు చెందిన రెండు రోడ్లకు సుదీర్ఘ కాలం తర్వాత మోక్షం లభిస్తోంది. ఈ రెండు రోడ్ల అభివృద్ధికి సంబంధించిన పనులను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. పన్నెండున్నర అడుగుల మేర సిమెంట్ కాంక్రీట్ రోడ్డు, దానికి ఇరువైపులా ఏడడుగుల మేర బెర్ములతో పక్కాగా ఈ రోడ్లను తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపట్టారు. ఏఐఐబీ నిధులు రూ.2.25 కోట్లతో ఈ రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు.

**పద్నాలుగేళ్లకు మోక్షం..**

బి.దొడ్డవరంలోని షిర్డీ సాయిబాబా ఆలయం నుంచి అప్పనపల్లిలోని గ్రామ దేవత కనకమహాలక్ష్మమ్మ ఆలయం వరకు 1.50 కిలోమీటర్ల మేర పీఆర్ రోడ్డు ఆధునీకరణకు రూ.84 లక్షలు నిధులు మంజూరయ్యాయి. 2009లో ఈ రోడ్డును అభివృద్ధి చేశారు. నాటి నుంచి నేటి వరకు నాటి పాలకులు ఈ రోడ్డు అభివృద్ధిని పట్టించుకోలేదు. పద్నాలుగేళ్ల తర్వాత ఈ రోడ్డుకు మోక్షం లభిస్తోంది. గోదావరి వరదకు దెబ్బతినకుండా పక్కాగా సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ఏర్పాటు చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాశర్లపూడిలంక నుంచి లూటుకుర్రు మీదుగా ఆదుర్రు వరకు 1750 మీటర్లు ఉన్న పీఆర్ రోడ్డు అభివృద్ధికి రూ.1.41 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ రోడ్డును చివరిసారిగా 2016 అభివృద్ధి చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ రోడ్డు పరిస్థితి కూడా ఇంతే. ఈ రెండు లింకు రోడ్లు పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## 29న అముడా చైర్మన్‌గా డేవిడ్‌రాజు ప్రమాణం

కొత్తపేట: అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అముడా) చైర్మన్‌గా గొల్లపల్లి డేవిడ్‌రాజు ఈ నెల 29న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి, ఎమ్మెల్యే జగ్గిరెడ్డి విజయానికి కృషి చేస్తూ విశ్వసనీయత చాటుకున్నారు. ఆ నేపథ్యంలో జగ్గిరెడ్డి సిఫారసు మేరకు సీఎం జగన్ అముడా చైర్మన్‌గా డేవిడ్‌రాజును నియమించారు. డేవిడ్‌రాజు ప్రమాణ స్వీకార వివరాలను ఎంపీపీ మార్గన గంగాధరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు సోమవారం విలేకరులకు వివరించారు. 29న నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా కొత్తపేట నుంచి అమలాపురంలోని సత్యనారాయణ గార్డెన్స్‌లో డేవిడ్‌రాజు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఉల్లి కషాయంతో పురుగుల నివారణ

అంబాజీపేట: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఉల్లి కషాయంతో కొబ్బరి తోటలను ఆశించే పురుగులు, తెగుళ్లు నివారించవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రాధిక అన్నారు. కె.పెదపూడిలో ప్రకృతి వ్యవసాయ ఇన్‌చార్జ్ నాగవరపు శ్రీనివాసరావు, ఐసీఆర్పీ కుడుపూడి లక్ష్మీదుర్గల ఆధ్వర్యంలో ఉల్లికషాయం తయారీ విధానంపై సోమవారం రైతులకు వివరించారు. ఉల్లిపాయలు 10 కేజీలు, వెల్లుల్లి 2 కేజీలు, పసుపు కేజీ, ఉమ్మెత్తాకు 5 కేజీలు, సీతాఫలాకులు 2 కేజీలు, వేప 5 కేజీలు వీటన్నంటి బాగా కలిపి వేయి లీటర్ల నీటిలో మరిగించాలన్నారు. 24 గంటలు తరువాత 10 లీటర్ల ద్రావణాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి ఎకరా కొబ్బరి తోటకు మొదలు కాకుండా చివరి భాగంలో పిచికారీ చేయాలన్నారు. దీని వలన నల్లి, తెల్ల దోమను నివారించవచ్చన్నారు. అనంతరం గుంటూరి కృష్ణంరాజు కొబ్బరితోటలో ఉల్లి కషాయంతో పిచికారీ చేసి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఐసీఆర్పీలు పి.సత్యమణి, సీహెచ్ శ్యామల, రైతులు పాల్గొన్నారు.

### యువతి ఆత్మహత్య

యానాం: నియోజకవర్గ పరిధిలో సోమవారం ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక యూకేవీ నగర్‌కు చెందిన మీసాల మౌనిక (22) తన నివాసంలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు ధ్రువీకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నూకరాజు తెలిపారు.

### నిత్యాన్నదానానికి రూ.25 వేల విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి వారి సన్నిధిలో అమలు చేస్తున్న నిత్యాన్నదానం ట్రస్టుకు రావులపాలెం మండలం లక్ష్మీపోలవరానికి చెందిన కొప్పిసెట్టి శ్రీనివాసరావు–సత్యశ్రీలక్ష్మి దంపతులు సోమవారం రూ.25 వేలు విరాళంగా అందించారు. వారికి అర్చకులు స్వామి వారి ఆశీస్సులు అందజేశారు.